వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 25 అక్టోబరు 2024

# విద్యార్థులలో విద్యాసామర్థ్యాలు పెంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 24) విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు 100% కృషి చేయాలని, దానికై ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారులు తగు ప్రణాళికలు రచించుకుని వాటిని సమర్థవంతంగా అమలుపరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. ఈరోజు కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణా కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులపై పూర్తి దృష్టి పెట్టామని దీనికోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిధులు విడుదల చేశామని, వీటిని పాఠశాల పరిశుభ్రత కొరకు అలాగే దానికి సంబంధించిన సామాన్లు కొనుగోలుకు మాత్రమే వినియోగించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ పనులను పాఠశాలలో నిర్వహించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షల గురించి చివరి రెండు నెలల్లో ప్రణాళికలు రచించడం కాకుండా మొదటి నుండే ప్రణాళిక బద్ధంగా పిల్లలను చదివించి పరీక్షలకు సమాయత్వం చేయటం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. పాఠశాలల్లో ఔషధ మొక్కలు అలాగే అవసరమైనటువంటి ఇతర మొక్కలను ఏర్పాటు చేయటానికి ప్రధానోపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో త్వరలో పాఠశాల వ్యవసాయం అనే కార్యక్రమాన్ని కూడా తీసుకుంటామని దానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు ఇంటి వద్ద రాత పనిని ప్రోత్సహించిన కొరకు వారికి నోటు పుస్తకాలను అందిస్తున్నామని ఈ నోటు పుస్తకాలు ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశం మీద జిల్లా రిసోర్స్ గ్రూప్ పని చేసిందని వాటిని సమర్థవంతంగా వినియోగింప చేయటం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాధికారుల బాధ్యత అని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఆయా తరగతికి సంబంధించిన మౌలిక భాష మరియు మిడత సామర్థ్యాలను అభివృద్ధి చేసి జిల్లాలో మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి ఫలితాలు సాధించాలని అందుకు అవసరమైనటువంటి సహాయ సహకారాలు జిల్లా నుండి అప్పనసరిగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, ప్రభుత్వ పరిష్కల సహాయ కమిషనర్ మాధవరావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు, జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు కౌన్సిలింగ్

మందమర్రి అక్టోబర్ 24 (వాయిస్ టుడే) బెల్లంపల్లి శాంతిఖని గనిలో మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ లకు సర్ఫేస్ లో గల వివిధ పదహారు డెసిగ్నేషన్లో ఉద్యోగాల గురించి కమిటీ సభ్యులైన ఎస్.ఓ.టు జి.ఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డి.జి ఎం.ఐ.ఈ.డి రాజన్న ఏరియా హాస్పిటల్ డాక్టర్ జయవాని ఆధ్వర్యంలో శుక్రవారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఓ టు.జి.ఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించిన తర్వాత సంబంధిత ఉద్యోగులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున ఈ అవకాశాన్ని మహిళా జనరల్ మజ్దూర్లు, బదిలీ వర్కర్లు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య బోస్ డివైపి ఎం రాజలింగు, ఆఫీస్ సూపర్డెంట్ పాల్గొన్నారు.

## రోటరీ తలపెట్టిన గొప్ప కార్యక్రమం పోలియో నిర్మూలనా కార్యక్రమం

### సతీష్ కుమార్ దంపతులకు సత్కారం



నెల్లూరు, అక్టోబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ నెల్లూరు సౌత్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ మాజీ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ 20వ శతాబ్ద ప్రారంభంలో వేలాదిమంది పిల్లలను ప్రభావితం చేసిన అత్యంత భయంకరమైన వ్యాధులలో పోలియో ఒకటి అన్నారు. 1985లో రోటరీ ఇంటర్నేషనల్ పోలియోకు వ్యతిరేకంగా వ్యాక్సిన్ అభివృద్ధి చేసిన మొదటి బృందానికి నాయకత్వం వహించిన జోనస్ సాల్క్ పుట్టిన రోజుకు గుర్తుగా రోటరీ ఇంటర్నేషనల్ అక్టోబర్ 22న ప్రపంచ పోలియో దినోత్సవం జరుపుకోవడం మొదలు పెట్టారు అని తెలిపారు. ఈ రోజున రోటరీ ఇంటర్నేషనల్, డబ్ల్యూహెచ్ఓ, ఇతరులు ప్రపంచ సంస్థలు పోలియో గురించి అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తాయి. ఈవెంట్లు ర్యాలీలు, వెబ్నార్లు, పాఠశాలలు, క్లబ్లలో పోటీలను నిర్వహిస్తారు. అలాగే పోలియో నిర్మూలనలో ప్రపంచం సాధించిన పురోగతిని గుర్తుచేసుకోవడం, పోలియో బాధిత దేశాల్లో వ్యాక్సిన్లు అందిస్తున్న ఫ్రంట్ లైన్ సిబ్బందిని సత్కరించడం జరుగుతుంది అని తెలిపారు. తాను రోటరీ క్లబ్ నెల్లూరు సౌత్ కార్యదర్శిగా ఉన్నప్పుడు అధ్యక్షురాలు త్రిపుర సుందరీ సహకారంతో వివిధ పాఠశాలల విద్యార్థుల ద్వారా లక్షా యాభై వేల రూపాయలు తాను అధ్యక్షుని గా ఉన్నప్పుడు రెండులక్షల రూపాయలు రోటరీ పల్స్ పోలియో ఫండుకు పంపానని తెలిపారు. ప్రతి పోలియో వ్యాక్సిన్ వేసేముందు రోజు పోలియో చుక్కల ప్రాముఖ్యత,అవసరం గురించి రాలీ నిర్వహించేవాడినని, ఇప్పటి వరకు జరిగిన అన్ని పల్స్ పోలియో చుక్కల మందు వేసే కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. పాల్గొన్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నెల్లూరు సౌత్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి సతీష్ కుమార్ దంపతులను శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించారు.




## మూతపడిన పాఠశాలను పునః ప్రారంభిద్దాం

### క్లస్టర్ హేచ్ ఎ. చంద్రకళ

మక్తల్ అక్టోబర్ 24 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండలం లోని జక్లర్ కాంప్లెక్స్ పరిధిలో చాలాకాలంగా మూతపడి ఉన్న యర్నాగన్ పల్లి ప్రాథమిక పాఠశాల ను పునః ప్రారంభం చేయడానికి గాను మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్ సూచన మేరకు జక్లేర్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి చంద్రకళ గారు క్లస్టర్ సీఆర్పి పరిమళ, కాట్రేవుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నర్సిరెడ్డి, మంతన్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరి గార్లతో కలిసి యార్నాగన్ పల్లి గ్రామానికి వెళ్ళి గ్రామ పెద్దలతో పాఠశాలను పునః ప్రారంభించడానికి చర్చించడం జరిగింది. ప్రభుత్వం ద్వారా పాఠశాలకు, విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాల గురించి కాట్రేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి గారు వివరించడం జరిగింది. గ్రామంలో మొత్తం 16 గురు విద్యార్థులు ఇతర పాఠశాలకు వెళ్తున్నట్టుగా గుర్తించడం జరిగింది. గ్రామంలో పాఠశాలను ప్రారంభిస్తే విద్యార్థులను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖతను వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం క్లస్టర్ పరిధి లోని కాట్రేవ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న సమ్మెటీవ్ పరీక్షల నిర్వహణ ను తనిఖీ చేశారు. తదుపరి పాఠశాలఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వారికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామకృష్ణారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, మధుసూదన్ గౌడ్, నరసింహ,రాజు,వెంకటప్ప ఉపాధ్యాయులు శివకుమార్ రమేష్, రామేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, రాజేష్, పూజిత తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆదాయ వనరులు పెంచేలా ప్రణాళిక సిద్ధం చెయ్యాలి: జిల్లా కలెక్టర్ ప్రశాంతి

### రుడా బోర్డు సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదం



రాజమహేంద్రవరం, అక్టోబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి) రుడా పరిధిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పీపీపీ విధానంలో చేపట్టి ఆదాయ వనరులని పెంచేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో 5 వ రుడా బోర్డ్ సమావేశం రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించగా , వైస్ చైర్మన్ న్ కేతన్ గార్గ ఇతర శాఖలకు కమిటి సభ్యులు అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూడా పరిధిలోని అక్రమ లేఔట్ లను క్రమబద్ధీకరణ చెయ్యడం ద్వారా సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందని తెలిపారు. ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవడం, రుడా పరిధిలో అనుమతులు జారీ కోసం వసూలు చేసే దరఖాస్తు రుసుము మొత్తాన్ని 500 రూపాయి ల నుంచి 1000 కి పెంపు ను సభ్యుల ఆమోదంతో సమావేశంలో ఆమోదించారు. 4 వ బోర్డ్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు చేపట్టిన పనులను పురోగతి పై సమీక్ష చేశారు. మున్సిపల్ కమిషనర్ మరియు రుడా వైస్ చైర్ పర్సన్ కేతన్ గార్గ రుడా పరిధిలో డెవలప్మెంట్ వర్కులను ఆపరేషనల్ %ఐ% మెయింటెనెన్స్ తో కూడిన ప్రతిపాదనలు చెయ్యాలని పేర్కొన్నారు. వాటి వలన మనం అభివృద్ధి పరిచిన పనులు, కట్టడాలు వలన రెవెన్యూ కూడా వస్తుందని ఆయన వివరించారు. సమావేశంలో రుడా కమిటీ సభ్యులు రుడా సెక్రటరీ శైలజా, టూరిజం ప్రాంతీయ సంచాలకులు వి స్వామి నాయుడు, ఇన్చార్జి జిల్లా గ్రామ పంచాయతి అధికారి ఎమ్. నాగలత, ఎస్ ఈ విద్యుత్ కే. తిలక్ కుమార్, జిల్లా రహదారుల భవనాల అధికారి ఎస్ బి వి రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్ , ఇన్చార్జి డిపిఒ ఎమ్ . నాగలత., మునిసిపల్ కమీషనరు నిడదవోలు, కొవ్వూరు, రామచంద్రపురం, రుడా సెక్రటరీ శైలజవల్లి , రుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జి. వి. ఎస్. ఎన్. మూర్తి, రుడా ప్లానింగ్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాస్, రుడా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ డి. పావని , రుడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి జి. నాగేశ్వరి , రుడా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుశీ కుమారి, రుడా ప్లానింగ్ అధికారులు మరియు తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి..

### వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎస్పి..

### కుటుంబంతో వెళ్తున్న వ్యక్తికి హెల్మెట్ అందజేత..

ఏలూరు, అక్టోబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి) రహదారి ప్రమాదాల నివారణ కోసం ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా ఎం. నాగులపల్లి నేషనల్ హైవే పై గతంలో యాక్సిడెంట్ కు గురైనవాహనాన్ని నిలుపుదల చేసి యాక్సిడెంట్ జరగటం వల్ల జరిగే అనర్థాలను గురించి ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు మరియు పోలీస్ సిబ్బంది మీడియా సిబ్బంది ఉద్యోగస్తులు ఉద్యోగ నిర్వహణకు వెళ్ళే సమయాలలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్పీ ఈ సందర్భంగా హితవు పలికారు. హెల్మెట్ లేనివారికి జరిమానాలతో శిక్షించడమే కాకుండా ముందుగా వారికి హెల్మెట్ వలన కలిగే లాభాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై తన కుటుంబ సభ్యులతో వెళుతున్న దాన్ని గమనించిన ఎస్పీ వాహనాన్ని ఆపి హెల్మెట్ అతనికి మరియు అతని భార్యకి కూడా హెల్మెట్ ను జిల్లా ఎస్పీ అందజేసి హెల్మెట్ ఉపయోగాలన వారికి వివరించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోతే ఆ ఒక వ్యక్తితోనే సరిపోదని తనపై ఆధారపడిన మొత్తం కుటుంబం రోడ్డున పడుతుందని ఎస్పీ హితవు పలికారు. ఇంటికి రావడంలో 10 నిమిషాలు ఆలస్యమైనా ఏమీ పర్వాలేదు గాని ఏదైనా ప్రమాదం జరిగితే మాత్రం ఆ కుటుంబానికి ఎనలేని నష్టం కలుగుతుందనే విషయంలను గ్రహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్, భీమడోలు ఇన్స్పెక్టర్ విల్సన్, ద్వారకా తిరుమల ఎస్ఐ సుదీర్ బాబు, భీమడోలు ఎస్ఐ సుధాకర్ డిస్టిక్ ట్రాఫిక్ రికార్డు బ్యూరో కానిస్టేబుల్ మధు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి.

## చింతకాని మండల భారాస అధ్యక్షుడి రిమాండ్

### పోలీసులపై దౌర్జన్యం కేసులో అరెస్టు

ఖమ్మం న్యాయవిభాగం: కొదుమూరు విద్యుత్ సబ్స్టేషన్ వద్ద విధుల్లో ఉన్న పోలీసులపై దౌర్జన్యం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న చింతకాని మండల భారాస అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య (ఏ10)తోపాటు గుని నరేశ్(ఏ1)ను పోలీసులు గురువారం కోర్టులో హాజరుపరిచారు. ఖమ్మం మూడో అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాధికారి వి.మాధవి నిందితులకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. నిందితులను జిల్లా జైలుకు తరలించారు. రిమాండ్ రిపోర్టు ప్రకారం.. ఈనెల 5న విద్యుదాఘాతంతో మరణించిన లచ్చగూడెం వాసి గుని ప్రసాద్ మృతదేహంతో కొదుమూరు ఉపకేంద్రం ఎదుట స్థానికులు ధర్నాకు దిగారు. పోలీసులు అక్కడికి చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించేందుకు పోలీసులు యత్నించడంతో నిరసనకారులు అడ్డుకున్నారు.

మృతదేహం ఉన్న ట్రాక్టర్ను కలెక్టరేట్ వద్దకు తరలించేందుకు ప్రయత్నించడంతో కొదుమూరు శివార్లలో పోలీసులు నిలిపేశారు. అక్కడ పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతోపాటు, కానిస్టేబుళ్లను నెట్టేసి దౌర్జన్యం చేశారు. పోలీసులు తప్పుకోకపోతే ట్రాక్టర్తో తొక్కించి చంపేస్తామని బెదిరించారు. ఆ ఘర్షణలో కానిస్టేబుల్ బాలాజీకి గాయాలయ్యాయి. ఎస్సై నాగుల్మీరా ఫిర్యాదు మేరకు ఏ-1 గుని నరేశ్(ట్రాక్టర్ డ్రైవర్), ఏ-2 గుని ఉదయ్, ఏ-3 చల్లి వెంకట్, ఏ-4 చల్లి రాము, ఏ-5 కుక్కల శ్రీకాంత్, ఏ-6 బందెల రమేశ్, ఏ-7 చింతల రామారావు, ఏ-8 షేక్ సిద్దా, ఏ-9 శీలం లింగయ్య, ఏ-10 పెంట్యాల పుల్లయ్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. నరేశ్, పుల్లయ్యను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.




## ఏబిసిడి వర్గీకరణ సదస్సును విజయవంతం చేయాలి

రామకృష్ణాపూర్ అక్టోబర్ 24 (వాయిస్ టుడే) ఈనెల 27న ఉమ్మడి ఆదిలాబాద్ జన్నారం లో జరిగే ఏబిసిడి వర్గీకరణ సదస్సును విజయవంతం చేయాలని మండల ఇన్చార్జి జీడి సారంగం, పట్టణ ఇన్చార్జ్ రాచర్ల సరేష్ కోరారు. శుక్రవారం పట్టణంలోని జిటి హాస్టల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్వాగతిస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో వర్గీకరణ చేయకముందే అసెంబ్లీలో నిండు సభలో అమలు చేస్తానని చెప్పి అమలు చేయకముందే 11 వేల డీఎస్సీ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, దీన్నిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈనెల ఉమ్మడి అదిలాబాద్ జన్నారంలో జరిగే ఏబిసిడి వర్గీకరణ సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరవుతారని, ఈ సదస్సుకు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల మాదిగ సోదరులు, ఉప కులాలు ఏబిసిడి వర్గీకరణ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల పోచయ్య, పుల్లూరు కళ్యాణ్, మాజీ ఎంపీటీసీ కన్నూరి రాజేందర్, గుడిసెల తిరుపతి, తుంగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.